


11న ఓపెన్ షటిల్ బాడ్మింటన్ టోర్నీ

ప్రజాశక్తి- కడియం

కడియం పోలీసు స్టేషన్ వద్ద ఉన్న ఓపెన్ షటిల్ బ్యాడ్మింటన్ గ్రౌండ్‌లో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని కడియం పోలీసు ఆధ్వర్యంలో షటిల్ బ్యాడ్మింటన్ టోర్నీని నిర్వహిస్తామని సిఐ పివిజి.తిలక్ తెలిపారు. ఈనెల 11వ తేదీ సాయంత్రం 4 గంటల నుంచి ప్రారంభమై 12 తేదీ సాయంత్రం వరకు జరుగుతుందని తెలిపారు. దీనికి ఇప్పటికే అన్ని ఏర్పాట్లూ చేశామన్నారు. ఔత్సాహికులు పోలీసు స్టేషన్ వద్దకు వచ్చి పేర్లు నమోదు చేసుకోవాలన్నారు.


కోర్టును పరిశీలస్తున్న సిఐ తిలక్

వైసిపి నేతలు మెక్కిందంతా కక్కిస్తాం...

'రా..కదిలి రా' బహిరంగ సభలో చంద్రబాబు

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి, కోటనందూరు

ఐదేళ్ల పాటు వైసిపి నాయకులు రాష్ట్రాన్ని దోచుకున్నారని, తాము అధికారంలోకి రాగానే వైసిపి నేతలు మెక్కిందంతా కక్కిస్తామని టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు అన్నారు. తునిలోని చామవరంలో బుధవారం నిర్వహించిన 'రా.. కదిలిరా' బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్ నేడు రాష్ట్రాన్ని అన్ని విధాలా నాశనం చేశారన్నారు. ప్రజలపై పెనుభారాలు మోపారన్నారు. జగన్ అహంకారమే అతని అంతానికి దారి తీసే పరిస్థితి నేడు నెలకొందన్నారు. వచ్చే ఎన్నికల్లో జగన్‌ను ఓడించి రాష్ట్రాన్ని గెలిపించాలన్నారు.

భారీగా పెరిగిన నిత్యవసరాలు

5 ఏళ్లలో రాష్ట్రంలో నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగాయన్నారు. టిడిపి హయాంలో రూ.70 ఉన్న పెట్రోలు నేడు రూ.110కి, రూ.70 ఉన్న డీజిల రూ.98 పెరిగాయన్నారు. బియ్యం, పప్పుల ధరలు రెట్టింపు అయ్యాయన్నారు. వంటనూనె రూ.60 నుంచి రూ.130కి ఎగబాకిందన్నారు. ఎల్‌పిజి గ్యాస్ సామాన్యులు కొనుగోలు చేయని పరిస్థితికి వచ్చిందన్నారు. పెరిగిన ధరలతో మళ్లీ కట్టెల పొయ్యిపై ఆడబిడ్డలు వంట చేసుకుంటున్నారన్నారు. టిడిపి అధికారంలోకొస్తే ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తామన్నారు. పండుగ వేళ ప్రజలు పస్తులుండే పరిస్థితిని తీసుకొచ్చారన్నారు.

టిడిపితోనే ప్రజల జీవితాల్లో వెలుగులు

సంక్షేమం, అభివృద్ధితో ప్రజల జీవితాల్లో వెలుగులు నింపింది టిడిపియేనని బాబు అన్నారు. పేదల్ని ఆదుకునే బాధ్యత తనదేనన్నారు. అన్న క్యాంటీన్లు మళ్లీ ఏర్పాటు చేసి పేదల ఆకలి తీర్చుతానని తెలిపారు. టిటిడిలోనూ భక్తులకు నాసిరకం భోజనం పెట్టడం దుర్మార్గమన్నారు. త్వరలోనే పేదల ప్రభుత్వం, రైతు రాజ్యం వస్తుందన్నారు. వచ్చే సంక్రాంతికి ప్రజల ముఖాల్లో వెలుగులు నింపుతామన్నారు. మ్యానిఫెస్టోలో అంశాలను ఆయన వివరించారు.


సభకు హాజరైన జనం, ఇన్‌సెట్‌లో మాట్లాడుతున్న చంద్రబాబు



నిరాశలో నిరుద్యోగులు

జగన్ నిరుద్యోగులను తీవ్రంగా నిరాశపరిచారని బాబు అన్నారు. జాబ్ క్యాలెండర్, మెగా డిఎస్‌సిలు ఏమయ్యాయని ప్రశ్నించారు. తమ పాలనలో లక్షలాది టీచర్ పోస్టులను భర్తీ చేశామని గుర్తు చేశారు. జగన్ ఒక్క టీచర్ పోస్టునూ భర్తీ చేయలేదన్నారు. జాబు కావాలంటే బాబు రావాలన్నారు. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలిస్తామని హామీ ఇచ్చారు. అన్నదాత పథకం ద్వారా రైతులకు ఏడాదికి రూ.20వేలు ఇస్తామన్నారు. ఆక్వా రైతుల్ని ఆదుకుంటామని తెలిపారు. జగన్ అప్పుల కోసం ప్రభుత్వ ఆస్తుల్ని తాకట్టు పెట్టారన్నారు. మళ్లీ గెలిస్తే ప్రజల్ని కూడా తాకట్టు పెడతాడని విమర్శించారు. తాము అధికారంలోకి వస్తే సంపద సృష్టించి ఆదాయం పెంచుతామని హామీ ఇచ్చారు.

రాజధాని లేకుండా చేశారు

మూడు రాజధానుల పేరుతో జగన్ రాష్ట్రానికి రాజధాని లేకుండా చేశారని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ హయాంలో రాజధానిగా అమరావతే ఉంటుందని స్పష్టం చేశారు. పరిశ్రమల పొల్యూషన్ కంట్రోల్ చేసి మత్స్యకారులను రక్షిస్తామన్నారు. మత్స్యకారులను తామే ఆదుకున్నామన్నారు. జగన్ జిఒ 217 తీసుకొచ్చి మత్స్యకారుల పొట్టకొట్టారన్నారు. మద్య నిషేదం, పోలవరం, సీపీఎస్ రద్దు, ప్రత్యేక హోదా హామీలు ఏమయ్యాయన్నారు.

మంత్రి రాజా అక్రమాలపై ధ్వజం

స్థానిక మంత్రి దాడిశెట్టి రాజా అక్రమాల రాజాగా మారారన్నారు. చెక్ పోస్టుల్లో వసూళ్లకు పాల్పడుతున్నారన్నారు. ఆయన మామూళ్లకు వ్యాపారులు పరారవుతున్నారని విమర్శించారు. 200పైగా ఎకరాలు కబ్జా చేశారన్నారు. కాకినాడ ఎంఎల్‌ఎ ద్వారంపూడి గంజాయి రవాణాకు ద్వారం తెరిచాడని తెలిపారు. బియ్యం మాఫియాను నడుపుతున్నది ద్వారంపూడి అని ఆరోపించారు. ఎంఎల్‌ఎ కన్నబాబు చేసిన అవినీతి అంతా ఇంతా కాదన్నారు. ఎంఎల్‌ఎలను మార్చడం కాదు ప్రజలనే జగన్‌ను మార్చేందుకు సిద్ధమయ్యారన్నారు. ఎస్‌సి, బిసి ఎంఎల్‌ఎలను మారుస్తున్న జగన్ పెద్దిరెడ్డి, ద్వారంపూడిలను ఎందుకు మార్చలేదని ప్రశ్నించారు. ఈ జిల్లాలో మిథున్ రెడ్డి, ఉత్తరాంధ్రలో విజయసాయిరెడ్డి, వైవీ సుబ్బారెడ్డిల పెత్తనం ఏంటన్నారు.

టిడిపి అధికారంలోకి వచ్చాక తాండవ రిజర్వాయర్ ఆధునికీకరిస్తామని, పోలవరం పూర్తి చేసి భవిష్యత్తులో 3 పంటలకు నీళ్లిస్తామన్నారు. వేముల వాడ, పెద్దాపురం ఎత్తిపోతల పథకాలకు మరమ్మతులు చేయిస్తామన్నారు. పుష్కర ఎత్తిపోతల పథకం, టూరిజాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. కాకినాడకు పూర్వవైభవం తెచ్చే బాధ్యత టీడీపీ జనసేనదేనని హామీ ఇచ్చారు. ఈ సభలో టిడిపి మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత, మాజీ మంత్రులు యనమల రామకృష్ణుడు, చిన్న రాజప్ప, బండారు సత్యానందరావు, చిక్కాల రామచంద్రరావు, మాజీ ఎంఎల్‌ఎలు వనమాడి కొండబాబు, ఎస్‌విఎస్‌ఎన్.వర్మ, దాట్ల బుచ్చిబాబు, అయితాబత్తుల ఆనందరావు, టిడిపి నియోజకవర్గాలు ఇన్‌ఛార్జులు వరుపుల సత్యప్రభ, యనమల దివ్య, మహాసేన రాజేష్ జనసేన నాయకులు పంతం నానాజీ, తుమ్మల రామస్వామి, ఉదయ్ శ్రీనివాస్, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు


రౌండ్ టేబ్ సమావేశంలో మాట్లాడుతన్న టిడిపి సీనియర్ నాయులు ఆదిరెడ్డి అప్పారావు

అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలి

ఎస్మాను ఉపసంహరించుకుని వేతనాలు పెంచాలి

రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలని, డిమాండ్లను నెరవేర్చాలని రౌండ్‌టేబుల్ సమావేశంలో వక్తలు అన్నారు. బుధవారం సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద అంగన్‌వాడీల నిరవధిక సమ్మె శిబిరంలో రాజకీయ పార్టీలు, కార్మిక, ఉద్యోగ సంఘాలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. సిపిఎం నగర కార్యదర్శి బి.పవన్ అధ్యక్షతన జరిగిన ఈ రౌండ్‌టేబుల్ సమావేశంలో జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు మాజీ ఎంఎల్‌సి కందుల దుర్గేష్ మాట్లాడుతూ ఎన్నికల ముందు జగన్మోహనరెడ్డి ఇచ్చిన హామీలు అమలు చేయమని అడుగుతున్న అంగన్‌వాడీలపై ప్రభుత్వం నిర్బంధం విధించడం విడ్డూరంగా ఉందన్నారు. అంగన్‌వాడీల న్యాయమైన పోరాటానికి తమ పూర్తి మద్దతు ఉంటుందన్నారు. టిడిపి సీనియర్ నేత, మాజీ ఎంఎల్‌సి ఆదిరెడ్డి అప్పారావు మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఓట్ల కోసం జగన్ ఎన్నో హామీలు ఇచ్చారన్నారు. అధికారంలోకొచ్చాక వాటిని మరిచారన్నారు. అక్క, చెల్లెమ్మలంటూ ఓట్లు దండుకున్న జగన్‌కి రాష్ట్రంలో 30రోజులుగా సమ్మె చేస్తూ రోడ్డుపై పోరాటాలు చేస్తున్న అంగన్‌వాడీలు కనిపించట్లేదా? అని ప్రశ్నించారు. సమస్యలు పరిష్కారమయ్యే వరకూ పోరాడాలని, ఈ పోరాటానికి టిడిపి అండగా ఉంటుందన్నారు. జనసేన పార్టీ నగర అధ్యక్షులు వై.శ్రీనివాసరావు, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి దేవక సుధాకర్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జువ్వల రాంబాబు, సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసి జిల్లా నాయకులు కె.జోజి, సిపిఐ రాజమండ్రి కార్యదర్శి వి.కొండలరావు, ఎస్‌టిఎఫ్‌ఐ జాతీయ కార్యదర్శి అరుణకుమారి, యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జయకర్, ఎ.షరీఫ్, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రాజులోవ, జట్లు లేబర్ యూనియన్ నాయకులు సప్పా రమణ, ఐద్వా జిల్లా అధ్యక్షులు జరీనా, ఎపి ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కోశాధికారి ఎం.వెంకటలక్ష్మి, ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి ఎస్.రాజా, ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.బేబిరాణి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి అంగన్‌వాడీలతో చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించాలన్నారు. ఎస్మా ప్రయోగాన్ని విరమించుకోవాలన్నారు. నోటీసులు ద్వారా బెదిరింపులు ఆపాలని డిమాండ్ చేశారు. నిత్యావసర వస్తువుల ధరలు వందల రెట్లు పెంచి, జీతాలు పెంచమంటే ఎందుకు పెంచట్లేదన్నారు. ఇలాగైతే అంగన్‌వాడీల కుటుంబాలు ఎలా బతకాలన్నారు. సామాజిక యాత్రలు చేస్తున్న జగన్ ప్రభుత్వానికి అంగన్‌వాడీల్లో అధిక శాతంగా ఉన్న ఎస్‌సి, ఎస్‌టి, బిసిలు కనిపించట్లేదా? అని ప్రశ్నించారు. ఇప్పటికైనా సమస్యలు పరిష్కరించాలని, లేకుంటే అంగన్‌వాడీల పోరాటంలో ప్రత్యక్షంగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ రౌంటేబుల్ సమావేశంలో మాజీ ఎంపిపి దారా ఏసురత్నం, సిహెచ్.సునీల్, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఎం.విజయగౌరి, ఎస్‌సి, ఎస్‌టి వెల్ఫేర్ యూనియన్ నాయకులు కోరుకొండ చిరంజీవి, ఎఐఎస్‌ఎఫ్ జిల్లా కన్వీనర్ సిహెచ్.సునీల్, యుటిఎఫ్ నాయకులు జె.రూపస్‌రావు, రమేష్, విజయబాబు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ఎస్.మూర్తి, జిల్లా కోశాధికారి కెఎస్‌వి.రామచంద్రరావు, ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాజమహేంద్రవరం ప్రాజెక్టు అధ్యక్షులు, కార్యదర్శి కె.శారద, కె.సునీత, కోశాధికారి రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మ్యూజియం సందర్శనను మరువలేను

కామన్వెల్త్ ఆఫ్ నేషన్స్ సెక్రటరీ జనరల్ ప్యాట్రిసియా

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం రూరల్

చారిత్రాత్మకమైన కాటన్ మ్యూజియాన్ని సందర్శించడం ప్రత్యేక అనుభూతిని ఇచ్చిందని బారోనెస్ ఆఫ్ అస్తల్, కామన్వెల్త్ ఆఫ్ నేషన్స్ సెక్రటరీ జనరల్ ప్యాట్రిసియా స్కాట్లాండ్ అన్నారు. బుధవారం ఆమె జెసి ఎన్.తేజ్‌భరత్, ఆర్‌డిఒ చైత్రవర్షిణిలతో కలిసి మ్యూజియం, కాటన్ బ్యారేజీని సందర్శించారు. కాటన్ బ్యారేజీకి ఐక్యరాజ్య సమితి ప్రపంచ వారసత్వ సంపదగా ప్రత్యేక గుర్తింపు ఇచ్చిందని జెసి ఆమెకు వివరించారు. కాటన్ మ్యూజియం సందర్శనలో భాగంగా తొలుత కాటన్ బ్యారెజి స్వరూపం, గోదావరీ నదీ ప్రవాహానికి సంబంధించిన నమూనాలను ఆమె పరిశీలించారు. అనంతరం కాటన్ జీవిత విశేషాలను, కాటన్ బ్యారేజ్ చారిత్రక నేపథ్యాన్ని ఇరిగేషన్ ఎస్ఇ జి.శ్రీనివాస రావు, డిఇ కాశీ విశ్వేశ్వరరావు వివరించారు. వారి వెంట డెబోరా మిచెల్ గ్రేసీ, ఎస్‌డిజి ఇంప్లిమెంటేషన్ కార్యాలయ ప్రత్యేక ప్రతినిధి ప్రజాపతి త్రివేది, యూనివర్శిటీ ఆఫ్ కాలిఫోర్నియా బర్కిలీ, యూఎస్ఎ గార్వుడ్ సెంటర్ ఫర్ కార్పొరేట్ ఇన్నోవేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రొఫెసర్ సోలమన్ డార్విన్, కేంద్ర యువజన విభాగం, కామన్వెల్త్ సెక్రటేరియట్ సుశీల్‌చంద్‌రామ్, గైట్ చైర్మన్ కెవి.సత్యనారాయణరాజు, వైస్ చైర్మన్ కె.శశికిరణ్‌వర్మ, తహాశీల్దార్ పి.చిన్నారావు తదితరులున్నారు.


మ్యూజియాన్ని సందర్శిస్తున్న ప్యాట్రిసియా

నర్సరీ రైతుల సమస్యలపై మంత్రికి వినతి

ప్రజాశక్తి-కడియం

నర్సరీ రైతుల సమస్యలపై సర్ ఆర్థర్ కాటన్ నర్సరీ ఫార్మర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మల్లు పోలరాజు ఆధ్వర్యంలో బుధవారం మంత్రి చెల్లు బోయిన వేణుగోపాలకృష్ణకు విన్నవించారు. ఆయన మర్యాదపూర్వకంగా కలిసి పూలబొకేను అందించారు. ఇటీవల మండలంలో నర్సరీల విద్యుత్ కనెక్షన్లకు మీటర్లు బిగిస్తున్నారన్నారు. గతంలో ఉచిత విద్యుత్ ఇచ్చారని ఇప్పుడు మీటర్లు వేయడం ఆందోళనకు గురిచేస్తుందన్నారు. విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి వెంటనే మీటర్లను నిలిపేయాలన్నారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించారని అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు. విద్యుత్ శాఖ అధికారులు, నర్సరీ రైతులతో సమావేశం నిర్వహించాలని, దానికి తానుకూడా వస్తానని చెప్పారన్నారు. అలాగే పోలీహౌస్ బిల్లులు మంజూరు చేయాలని కోరారు. ఈ మేరకు వినతిపత్రం అందించారు. మంత్రిని కలిసినవారిలో అసోసియేషన్ సెక్రటరీ గాద నాగేశ్వరరావు డైరెక్టర్లు జంగా సుబ్బారావు, గాజుల రత్తయ్య, తాడాల నాగేశ్వరరావు, పిఆర్ఒ గరగ నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

బెదిరింపులకు బెదిరేది లేదు

కొనసాగుతున్న అంగన్‌వాడీల సమ్మె

ప్రజాశక్తి - యంత్రాంగం

ప్రభుత్వ బెదిరింపులకు బెదిరేది లేదని అంగన్‌వాడీలు స్పష్టం చేశారు. వారు చేపట్టిననిరవధిక దీక్ష బుధవారం నాటికి 30వ రోజుకు చేరుకుంది. **రాజమహేంద్రవరం** సబ్ కలెక్టరేట్ వద్ద 24గంటల దీక్ష శిబిరం కొనసాగుతోంది. రంగంపేట ప్రాజెక్టుపరిధిలోని అంగన్‌వాడీలు ఈ దీక్షలో కూర్చొన్నారు. ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.బేబిరాణి ప్రారంభించారు. ఈ సందర్భంగా బేబిరాణి మాట్లాడుతూ అంగన్‌వాడీలు సమ్మె 30రోజులకి చేరినా ప్రభుత్వం మొద్దు నిద్రను వీడదలేదన్నారు. అంగన్‌వాడీలపై ఎస్మాను ప్రయోగించి ఏం చేయగలిగారన్నారు. వై నాట్ 175 అంటూ జగన్ ప్రజల్ని అడుగుతున్నారని, అసలు జగన్మోహన్ రెడ్డి ఎవరికి ఏమి చేశారని 175 ఎంఎల్‌ఎ సీట్లు ఇవ్వాలని ప్రశ్నించారు. రాష్ట్రంలో సుమారు 5 లక్షలు మంది స్కీం వర్కర్లు, మూడు లక్షల మంది కాంట్రాక్ట్ అవుట్‌సోర్సింగ్ కార్మికులు, సుమారు కోటి మంది అసంఘటిత రంగ కార్మికులు వైసిపి ప్రభుత్వం హయాంలో ఎలాంటి ప్రయోజనం పొందలేదన్నారు. ఈ ప్రభుత్వం ప్రతి ఏటా ఒక్కొక్క కుటుంబంపై సుమారు రూ.90 వేల చొప్పున ఐదేళ్ల కాలంలో సుమారు రూ.5 లక్షలు భారం మోపిందని విమర్శించారు. యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు జె.రూపస్‌రావు, జిల్లా కార్యదర్శి విజయ గౌరీ, విజయబాబు మద్దతు తెలిపారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రాజులోవ, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి జువ్వల రాంబాబు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ఆఫీస్ బ్యారర్స్ బి.మార్త, దుర్గాంభ, కె.శారద, కె.సునీత, రామలక్ష్మి పాల్గొన్నారు. **గోకవరం** తహశీల్దార్ కార్యాలయం సమీపంలో అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మెకు గోకవరం ఎల్‌ఐసి యూనియన్ నాయకులు మద్దతు తెలిపారు. ఎల్‌ఐసి యూనియన్ నాయకులు, అంగన్‌వాడీలు పాల్గొన్నారు. **చాగల్లులో** అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మె 30 రోజుకు చేరుకుంది. శిబిరం వద్దకు అధికారులు వచ్చి షోకాజ్ నోటీసులు ఇచ్చే ప్రయత్నం చేశారు. అంగన్‌వాడీలు వాటిని తిరస్కరించారు. దీంతో వారి ఇళ్లకు వెళ్లి నోటీలసు అంటించారు. ఈ సందర్భంగా పి.విజయకుమారి, కె.లక్ష్మి మాట్లాడారు. సమ్మెలో అంగన్‌వాడీ వర్కర్ స్పృహ తప్పి పడిపోవడంతో వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అలాగే జిఒ 2 కాపీలను దహనం చేశారు. యూనియన్ గౌరవాధ్యక్షులు జువ్వల రాంబాబు హాజరై మాట్లాడారు. సిపిఎం మండల కార్యదర్శి కెకె.దుర్గారావు, అంగన్‌వాడీ నాయకుల దమయంతి, ఎ. శ్రీదేవి, బి.మహాలక్ష్మి, ఎస్.అరుణ్ కుమారి పాల్గొన్నారు. **దేవరపల్లిలో** సమ్మె కొనసాగుతోంది. యూనియన్ నాయకుటు టిపి.లక్ష్మి మాట్లాడారు. ఎస్మా పేరుతో వేధించడం తగదన్నారు. షోకాజు నోటీసులిస్తే భయపడేది లేదన్నారు. సమ్మెను అణిచివేయాలనే ప్రయత్నాలు మాని సమస్యలు పరిష్కరించే మార్గాన్ని ప్రభుత్వం చూడాలని హితవు పలికారు ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి ఎస్.భగత్, నాయకులు రత్నాజీ, అంగన్‌వాడీ యూనియన్ నాయకులు కె.కుమారి, ఎ.పద్మకామేశ్వరి, కె.వరలక్ష్మి, పి.నాగేశ్వరి, కె.శివలీల పాల్గొన్నారు. **రాజానగరంలో** అంగన్‌వాడీలు బిక్షాటన చేశారు. ఎంపిడిఒ కార్యాలయం ఆవరణలో రిలే నిరాహారదీక్షలు నిర్వహించారు. ఎం.మార్తా, వి.బేబి, ఎన్.పాపచంద్ర పాల్గొన్నారు. **తాళ్లపూడిలో** సమ్మెను కొనసాగించారు. **గోపాలపురంలో** సిఐటియు మండల అధ్యక్షురాలు రామలక్ష్మి ఆధ్వర్యంలో అంగన్‌వాడీలు చేపట్టిన దీక్షలు 30వ రోజుకు చేరాయి. హామీలను తక్షణమే నెరవేర్చాలని డిమాండ్ చేశారు.



రాజమహేంద్రవరంలో అంగన్‌వాడీలకు మద్దతు తెలుపుతున్న యుటిఎఫ్ నాయకులు


దేవరపల్లిలో...



చాగల్లులో జిఒ ప్రతులను దహనం చేస్తున్న అంగన్‌వాడీలు

కార్టూ'నిజం'



గంటపాటు ఎల్‌ఐసి ఉద్యోగుల సమ్మె

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

సమస్యలను పరిష్కరించాలంటూ ఎల్‌ఐసి ఉద్యోగులు బుధవారం గంటపాటు మెరుపు సమ్మెకు దిగారు. వేతన సవరణ చర్చలను తక్షణమే ప్రారంభించాలని, నూతన పింఛను పథకంలో ఉన్న ఉద్యోగులకు(ఎన్‌పిఎస్‌ను రద్దు చేసి ఒపిఎస్‌ను అమలు చేసే లోపు) యాజమాన్య వాటాను 14శాతానికి పెంచాలని, అన్ని తరగతుల ఉద్యోగుల నియామకాలను తక్షణమే చేపట్టాలని డిమాండ్ చేస్తూ జాయింట్ ఫ్రంట్ ఆధ్వర్యంలో రాజమహేంద్ర వరంలోని ఎల్‌ఐసి డివిజనల్ కార్యాలయంలో ఉద్యోగులు, అధికారులు, డెవలప్‌మెంట్ అధికారులు బుధవారం భోజన విరామానికి ముందు ఈ సమ్మె చేశారు. ఈ సంద్భంగా అన్ని తరగతుల ఉద్యోగ సంఘాల నాయకులు మాట్లాడారు. ఎల్‌ఐసి ఉద్యోగుల డిమాండ్ల సాధనకు నేడు టోకెన్ సమ్మె విజయవంతం అయ్యిందన్నారు. యాజమాన్యం స్పందన లేకుంటే తర్వాత పోరాటం ఉధృతం చేస్తామన్నారు. ఉద్యోగుల సంఘ నాయకులు గుబ్బల రాంబాబు,ఎం కోదండరామ్, పి.సతీష్, డెవలప్‌మెంట్ ఆఫీసర్స్ నాయకులు కె.అశోక్, క్లాస్-1 అధికారుల సంఘం నాయకులు ప్రసాద్ తదితరులు మాట్లాడారు. ఉద్యోగ సంఘాల నాయకులు ఈశ్వరరావు, సత్యదేవ, మాథ్యూస్, శిరీష, జి.శ్రీనివాస్, విశ్వనాథ్, బి.శ్రీనివాసరావు, ఎస్.గన్నెయ్య, పట్నాయక్, దొరబాబు, పిఎస్‌ఎన్. రాజు, పి.సాయిబాబా, షఫీద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న ఎల్‌ఐసి నాయకులు


ఉండ్రాజవరం మండలం వెలగదుర్రులో నోటీసులు గోడకు అంటిస్తున్న విఆర్ఒ

అంగన్‌వాడీలకు షోకాజ్ నోటీసులు

ప్రజాశక్తి-నల్లజర్ల, ఉండ్రాజవరం, తాళ్లపూడి

సమ్మెలో కొనసాగుతున్న అంగనవాడీ వర్కర్లు, హెల్పర్లకు ప్రభుత్వం షోకాజ్ నోటీసులు జారీ చేసింది. ఉద్యోగ నియమ నిబంధనల ఉల్లంఘనపై తగు క్రమశిక్షనా చర్యలు తీసుకొనుటకు సంజాయిషీ కోరుట గురించి అంటూ మెమో నెంబర్(1)ను అధికారులు గోడలకు అతికించి వెళ్లారు. బుధవారం దూబచర్ల గ్రామానికి చెందిన అంగన్‌వాడీలు సమ్మెలో ఉన్నారు. దీంతో ఉద్యోగులు వారి కుటుంబ సభ్యుల వద్దకు వెళ్లి నోటీసు ఇచ్చేందుకు ప్రయత్నించారు. వారు నిరాకరించడంతో ఇళ్ల గోడలకు నోటీసులను అంటించి వెళ్లారు. ఉండ్రాజవరంలో అంగన్‌వాడీల ఇళ్లకు వెళ్లి అధికారులు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. అంగన్‌వాడీలు సమ్మెలో ఉండటంతో వారి ఇళ్ల గోడలకు, గేట్లకు నోటీసులు అంటించారు. తాళ్లపూడిలో అంగన్‌వాడీ కేంద్రాలకు, వారి ఇళ్ల తలుపులు గోడలకు అధికారులు నోటీసులు అంటించారు. పది రోజుల్లోగా విధులకు హాజరు కాకపోతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు ఆ నోటీసుల్లో పేర్కొన్నారు.

మున్సిపల్ కార్మికుల ఆర్‌జెడి కార్యాలయం ముట్టడి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

సమస్యలను పరిష్కరించాలంటూ మున్సిపల్ కార్మికులు బుధవారం ఆర్‌జెడి కార్యాలయాన్ని ముట్టడించారు. అంతకుముందు స్థానిక రెల్లిపేట నుంచి ఆర్‌జెడి కార్యాలయం వరకూ ర్యాలీ నిర్వమించారు. ఈ సందర్భంగా ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు రావులపల్లి రవీంద్రనాథ్ మాట్లాడారు. సమస్యలను పరిష్కరించకుంటే తమ సత్తా చూపుతామన్నారు. పారిశుధ్య కార్మికుల పట్ల ప్రభుత్వం మొండివైఖరిని వీడాలన్నారు. సమస్యలపై స్పందించని ప్రజాప్రతినిధులకు వచ్చే ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ కార్మికులు సమ్మె చేస్తున్నా ఒక్క ప్రజాప్రతినిధి కూడా స్పందించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో ఓటుతో వారికి బుద్ధి చెప్పాలన్నారు. మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు నెక్కంటి సుబ్బారావు మాట్లాడుతూ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలన్నారు. ఈ సందర్భంగా ఆర్‌జెడి సత్యనారాయణ కార్మికులతో మాట్లాడారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నేతలు భజంత్రి శ్రీనివాస్, టి.వాసు, కె.మల్లేశ్వరరావు, జిల్లా గౌరవాధ్యక్షులు తాటిపాక మధు, ఎఐటియుసి నేతలు తోకల ప్రసాద్, కుంద్రపు రాంబాబు, పి.సత్యనారాయణ, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.



నేరాలు ఘోరాలు

గంజాయి కేసులో ఇద్దరు అరెస్ట్

ప్రజాశక్తి - జగ్గంపేట రూరల్

మూడేళ్ల క్రితం కిర్లంపూడి మండలం తామరాడ వద్ద 750 కేజీల గంజాయిని వదిలేసి పరారైన ముద్దాయిలను బుధవారం అదుపులోకి తీసుకున్నట్లు జగ్గంపేట సిఐ లక్ష్మణరావు తెలిపారు. స్థానికంగా బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2021లో కిర్లంపూడి పోలీస్ స్టేషన్‌లో అప్పటి ఎస్ఐ తిరుపతి రావు నమోదు చేసిన కేసును సాంకేతిక పరిజ్ఞానంతో చేదించడం జరిగిందన్నారు. 750 కేజీల గంజాయి 152 ప్యాకెట్లుగా చేసి స్కార్పియో వాహనంలో తరలిస్తూ ఆ వాహనాన్ని తామరాడ కాలువ గట్టున వదిలి వెళ్ళిపోయారని చెప్పారు. ఆ కేసులో ఐదుగురు ముద్దాయిలలో హనుమన్ శేకులల్ మోహింతి, సమీర్ సుధాకర్ గవండే అను ఇద్దరు మహారాష్ట్రకు చెందిన వారిని కిర్లంపూడి మండలం కృష్ణవరం టోల్ గేట్ వద్ద అరెస్ట్ చేశామన్నారు. మిగిలిన ముగ్గురి కోసం గాలిస్తున్నట్లు సిఐ చెప్పారు.

20 లీటర్ల సారా స్వాధీనం

ప్రజాశక్తి - పెద్దాపురం

మండలంలోని కట్టమూరులో బుధవారం నిర్వహించిన దాడుల్లో 20 లీటర్ల సారా స్వాధీనం చేసుకుని వ్యక్తిని అరెస్టు చేసినట్లు ఎస్ఇబి ఇన్‌స్పెక్టర్ కెవి.స్వామి తెలిపారు. ఈ దాడుల్లో భాగంగా సారా తయారికి సిద్ధంగా ఉంచిన 600 లీటర్ల పులిసిన బెల్లపు ఊటను ధ్వంసం చేశామన్నారు. పెద్దాపురం స్టేషన్ పరిధిలో వివిధ కేసులలో తప్పించుకు తిరుగుతున్న ఇద్దరిని అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచామన్నారు. ఈ దాడుల్లో ఎస్ఇబి ఎస్ఐ వై.నాగేంద్రకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

సారా బట్టీపై పోలీసుల దాడి

ప్రజాశక్తి - సామర్లకోట రూరల్

పట్టణ శివారులోని పిఠాపురం రోడ్‌లో తంబూరి వారి గొయ్యి సమీపాన నాటు సారాయి తయారీ కేంద్రంపై పోలీసులు దాడి చేశారు. ముందస్తుగా వచ్చిన సమాచారంతో సిఐ సురేష్, ఎస్ఐ మౌనిక, సిబ్బంది ఆధ్వర్యంలో దాడి చేశారు. ఈ దాడిలో 50 లీటర్లు సారా స్వాధీనం చేసుకుని, 1500 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేశారు. అరెస్టు చేసిన వ్యక్తి గతంలో సారా కేసుల్లో ముద్దాయేనని సిఐ సురేష్ తెలిపారు. ఈ దాడుల్లో విఆర్ఒ ఎన్.మురళీకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా సంక్రాంతి సంబరాలు

ప్రజాశక్తి - నిడదవోలు

స్ప్రింగ్ బోర్డ్ స్కూల్లో సంక్రాంతి సంబరాలు బుధవారం ఘనంగా జరిగాయి. ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. విద్యార్థులు వివిధ సాంస్కృతిక ప్రదర్శనలు ఇచ్చారు. ఈ కార్యక్రమాలకు అతిథులుగా కౌన్సిలర్స్ కొత్తపల్లి సుప్రియ, ఆలమూరి భారతి, పడాల శిరీష, రోటరీ క్లబ్ నిడదవోలు ప్రెసిడెంట్ కీర్తి ఆంజనేయులు, ఆంధ్రప్రదేశ్ సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ జాయింట్ ట్రెజరర్ పొన్నా సుబ్రహ్మణ్య శర్మ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో స్కూల్ విద్యార్థులు, తల్లి తండ్రులు, సిబ్బంది,పాల్గొన్నారని కరస్పాండెంట్ కె.గోపాలకృష్ణ తెలిపారు.

కానూరు పిహెచ్‌సిలో తనిఖీలు

ప్రజాశక్తి - పెరవలి

కానూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గ్రామీణ వైద్య సేవలపై జిల్లా వైద్య శాఖ టాస్క్‌ఫోర్స్ సిబ్బంది బుధవారం తనిఖీలు నిర్వహించారు. గర్భిణులు, బాలింతలు, ప్రజలకు అందుతున్న వైద్యసేవలపై ఆరా తీశారు. పలు రికార్డులను పరిశీలించారు. చిన్నారులకు ఇచ్చే టీకాలపై ఆరా తీశారు. ఈ బృందంలో డిపిఎంఒ డాక్టర్ అభిషేక్‌రెడ్డి, జిల్లా గణాంక అధికారి కుమార్ స్వామి, డిపిహెచ్‌ఎన్ఒ వసంతలక్ష్మి, డిపిఒ సంధ్యారెడ్డి, డేటా మేనేజర్ రామకృష్ణ ఉన్నారు. పిహెచ్‌సి వైద్యులు హేమరాజ్, జి.సత్యేంద్రకుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

ఆసుపత్రికి వెళ్లి పింఛను అందజేత

ప్రజాశక్తి - తాళ్లపూడి

అనారోగ్య సమస్యలతో రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రిలోని అత్యవసర విభాగంలో చికిత్స పొందుతున్న తాళ్లపూడికి చెందిన కొడమంచిలి బూరమ్మ అనే వృద్ధిరాలికి వాలంటీర్ కొండేపూడి విజయకుమారి ఆసుపత్రికి వెళ్లి పింఛను అందించింది. ఈ సందర్భంగా ఆమెను పలువురు అభినందించారు. విజయకుమారి రెండు సార్లు సేవా రత్న అవార్డులను అందుకుందని గ్రామ కార్యదర్శి సిహెచ్ ఆశా అలేఖ్య తెలిపారు. వాలంటీర్ సేవను కార్యదర్శితో పాటు వెల్ఫేర్ అసిస్టెంట్ జి.గణేష్ తోటి వాలంటీర్లు అభినందించారు.

పిఆర్‌సి బకాయిలు వెంటనే చెల్లించాలి

ప్రజాశక్తి-నల్లజర్ల

ఉద్యోగులకు, పెన్షనర్లకు కరువు భత్యం, పిఆర్‌సి బకాయిలను వెంటనే చెల్లించాలని పెన్షనర్ల సంఘం మండల అధ్యక్షులు ఐవి.సత్యం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యవర్గ సమావేశం మంగళవారం స్థానిక ఉన్నత పాఠశాలలో నిర్వహించారు సమావేశానికి సత్యం అధ్యక్షత వహించి మాట్లాడారు. 12వ పిఆర్‌సి కమిటీ నివేదిక అందేలోపు 30 శాతం మధ్యంతర భృతి చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి ఊనమట్ల వెంకటేశ్వరరావు, సహాధ్యక్షులు షేక్ ఆలీసాహెబ్, ప్రసాద్, కోశాధికారి, ప్రభుదాస్, ఐడివి.అప్పారావు, కాలి సుబ్బారావు, యేసు రత్నం, నెక్కలపూడి ప్రతాప్, రాజేంద్రప్రసాద్, సుంకర దత్తు, బాలయ్య. తదితరులు పాల్గొన్నారు.

కొబ్బరి, ఆయిల్ ఫామ్ సాగుపై అవగాహన

ప్రజాశక్తి - చాగల్లు

కొబ్బరి, ఆయిల్‌ఫామ్ తోటల సాగుపై కలవలపల్లి ఆర్‌బికె వద్ద రైతులకు బుధవారం అవగాహనా సదస్సు నిర్వహించారు. శాస్త్రవేత్త డాక్టర్ చలపతిరావు మాట్లాడుతూ పరిస్థితుల ప్రవావం వల్ల చాగల్లు మండలంలో కొబ్బరి, ఆయిల్ ఫాం తోటలకు తెల్లదోమ సోకుతుందన్నారు. దీనిని అరికట్టడానికి అవగాహన అవసరమన్నారు. దీని నివారణ చర్యలను వివరించారు. పసుపురంగు జిగురు అట్టలను చెట్లపై ఉంచాలని తెలిపారు. కలవలపల్లి, చిక్కాలలో క్షేత్రస్థాయిలో తోటలను పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు సుజాత, రైతులు ముళ్లపూడి మురళి, కె.హరినాథ్ పాల్గొన్నారు.

బెదిరింపులకు తలొగ్గేది లేదు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం



షోకాజు నోటీసులు ఇచ్చినా, బెదిరింపులకు పాల్పడినా తలొగ్గేది లేదని ఎస్ఎస్ఎ ఉద్యోగులు స్పష్టం చేస్తున్నారు. తమ డిమాండ్లను నెరవేర్చేవరకూ సమ్మెను విరమించేది లేదని జిల్లా జెఎసి నాయకులు హెచ్చరించారు. డిఇఒ కార్యాలయం ఎదురుగా సమగ్ర శిక్ష కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమ్మె బుధవారం నాటికి 22వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా జెఎసి నాయకులు మాట్లాడారు. ప్రధానంగా హెచ్‌ఆర్ పాలసీ అమలు చేయడం, ప్రస్తుతమున్న పార్ట్ టైం విధానాన్ని రద్దుచేసి ఫుల్ టైం కాంట్రాక్టు విధానాన్ని అమలు చేయాలని, అవుట్‌సోర్సింగ్ సిబ్బందిని, కాంట్రాక్ట్ పద్ధతిలోకి మార్చి, వేతనాలు పెంచి ప్రతి నెలా ఒకటోతేదీన విడుదల చేయాలని నాయకులు ఎం.రఘునాథ్, డి.వంశికష్ణంరాజు, పి.దుర్గాప్రసాద్, ఆర్.వెంకట్రాజు, మిరపరాజు, వెంకట్ తదితరులు డిమాండ్ చేవారు. సమ్మెను బలహీనపరిచే చరవాణి సందేశాలకు స్పందించొద్దని, ఇదే పట్టుదలతో సమ్మెను విజయవంతం చేయాలని నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.అరుణకుమారి, జిల్లా అసోసియేట్ నాయకులు ఎం.విజయగౌరీ, జిల్లా అధ్యక్షులు పి.జయకర్, పిటిఐ ఎం.సత్యానందం, హెచ్‌ఎం పైడియ్య తదితరులు మాట్లాడారు. ° సమగ్రశిక్ష ఉద్యోగులు దుర్గ, ప్రసన్నకుమార్, షేక్ బాజీ, అరుణ్ కుమార్, ప్రవీణ్, ప్రియదర్శిని, స్వప్న ప్రియ, పెద్దిరాజు, శ్రీదేవి, కొండలరావు, చిన్న రామారావు, మహేశ్వరి, మోహిని, సతీష్, మహేశ్వరరావు, లక్ష్మణరావు, సుమలత, రవి, శ్రీనివాస్, మునీశ్వరరావు, యుటిఎఫ్ నాయకులు దయానిధి, రూపప్రావ్, ప్రసాద్, రమేష్ బాబు, శ్రీనివాస్, ఫణి కుమార్, శ్రీనుబాబు, విజయబాబు, తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా 'ఆడుదాం ఆంధ్ర'

ప్రజాశక్తి - యంత్రాంగం

మండల స్థాయి ఆడుదాం ఆంధ్ర పోటీలు బుధవారం ఉత్సాహంగా జరిగాయి. **రాజమహేంద్రవరం రూరల్** సిఎంఆర్ పాలిటెక్నిక్ కళాశాల, ధవళేశ్వరం బాలుర ఉన్నత పాఠశాలలో లో మండల స్థాయి ఆడుదాం ఆంధ్ర పోటీలను జెసి తేజ్‌భరత్ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ క్రీడల్లో యువతకు ఉన్న ఆసక్తిని గుర్తించి ప్రోత్సహించేందుకు ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తుందన్నారు. క్రీడాకారులు క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నేషనల్ బీచ్ వాలీబాల్ మెడలిస్ట్ వై.లలితాదేవి, జిల్లా సీనియర్ క్రీడా కోచ్ బిఎంఎం.శేషగిరి, ఎంపిడిఒ డి.శ్రీనివాసరావు, తహశీల్దార్ పి.చిన్నారావు, ధవలేశ్వరం పంచాయతీ గ్రేడ్1 సెక్రటరీ డి.సూరిబాబు పాల్గొన్నారు. **తాళ్లపూడి** మండలం కెఎస్‌ఆర్‌జిహెచ్ ఉన్నత పాఠశాలలో సర్పంచ్ కొమ్మిరెడ్డి పరువురామారావు, ఎంపిడిఒ రమణ ఈ పోటీలను ప్రారంభించారు. గ్రామ కార్యదర్శి శ్రీనివాస్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. **కడియం** మండల స్థాయి వాలీబాల్ పోటీలను జేగురుపాడు జిల్లా పరిషత్ హై స్కూల్ గ్రౌండ్‌లో బుధవారం సర్పంచ్ వై.స్టాలిన్ ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా వైసిపి రాష్ట్ర కార్యదర్శి గిరజాల బాబు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు ఆకుల సుధాకర్, ఎంపిడిఒ రత్నకుమారి, తహశీల్దార్ సుజాత, ఫిషర్ మెన్ సొసైటీ అధ్యక్షులు ఎస్.కిరణ్, పంచాయతీ కార్యదర్శి శిరీష, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.



క్రికెట్ మ్యాచ్‌ను ప్రారంభిస్తున్న జెసి

వాస్తవాలకు విరుద్ధంగా మంత్రి వ్యాఖ్యలు

ప్రజాశక్తి - పిఠాపురం, ఏలేశ్వరం

ఎపి ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌పై రాష్ట్ర మంత్రి ధర్మాన ప్రసా దరావు వ్యాఖ్యలు వాస్తవాలకు విరు ద్ధంగా ఉన్నాయని పలువురు న్యాయ వాదులు అన్నారు. స్థానికంగా జరు గుతున్న రిలే నిరహారదీక్షలను బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎం.రాజారావు, కెఎస్‌ఆర్.భాస్కర్ ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆలిండియా లాయర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్య దర్శులు మేడపాటి ధర్మారెడ్డి, గుదిమెళ్ళ శ్రీభాస్కరాచార్యులు మాట్లాడుతూ న్యాయ వాదుల ఉద్యమం పట్ల ప్రభుత్వం సాను కూలంగా ఉన్నట్లు వ్యాఖ్యలు చేస్తూనే రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు ద్వారా ఈ చట్టం చాలా గొప్పదన్నట్లు వ్యా ఖ్యలు చేయడం ప్రభుత్వం రెండు నాలు కల ధోరణి స్పష్టం చేస్తుందన్నారు. కొత్త సురేష్, జిపివి సత్య నారాయణ, కొంగు నూకరాజు, కోడిగుడ్డు లోవరాజు, విసరపు భార్గవి దీక్ష చేప ట్టారు. ఈ కార్యక్రమంలో పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు. ప్రత్తిపాడు కోర్ట్ ఆవరణలో న్యాయవాదులు రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు చిట్టంశెట్టి పుల్లయ్య మాట్లాడు తూ పేద, మధ్యతరగతి ప్రజలతోపాటు చిన్న, సన్నకారు రైతులకు కూడా ఇబ్బం దికరంగా మారే ఎపి ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్- 2022ను వెంటనే రద్దు చేయా లని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భార్ అసోసియేషన్ కార్యదర్శి బొంగు ఖూరి మధుబాబు, మాజీ అధ్యక్షుడు బు గతా శివ, న్యాయవాదులు ఆడారి సుగు ణ, ఆకుల హరిబాబు, ఆర్ వెంకట్రావు, కె. సూర్యప్రకాష్, రాయి శ్రీను, పాల్గొన్నారు.



పిఠాపురంలో న్యాయవాదుల దీక్ష



కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ తదితరులు

పేరూరు లో 'సామాజిక సమతా సంకల్పం'

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

పేరూరులో సామాజిక సమతా సంకల్పం కార్యక్రమాన్ని సర్పంచ్ దాసరి అరుణడేవిడ్ అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ముందుగా తాడిగుంట సెంటర్లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విజయవాడలో నిర్మించిన అంబేద్కర్ విగ్రహాన్ని ఈ నెల 19న సిఎం జగన్ ఆవిష్కరిస్తారన్నారు. అందుకు సంఘీభావంగా సంతకాల సేకరణ కార్య క్రమం నిర్వహించామన్నారు. కార్యక్రమ ంలో ఉపసర్పంచ్ కుడుపూడి సత్య నారాయణ, ఎంపిటిసి సభ్యులు చోళ్లంగి సుబ్బరామ్, వాసంశెట్టి శ్రీనివాస్, అంబే ద్కర్ యువ జనసంఘ అధ్యక్షులు జె.శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ యువజనోత్సవాలు

ప్రజాశక్తి-యంత్రాంగం

వివేకానందుని జయంతి సందర్భంగా జిల్లా పలుచోట్ల జాతీయ యువజనోత్సవాలు బుధవారం ఘనంగా నిర్వహించారు. **మండపేట** నేటి ఆధునిక సమాజంలో యువత పాత్ర ఎంతో కీలకమని రామచంద్రపురం డిఎస్‌పి టిఎస్‌ఆర్‌కె.ప్రసాద్ అన్నారు. బుధవారం స్థానిక ఆలమూరు రోడ్డులోని విజ్ఞాన్ జూనియర్ కళాశాలలో విజ్ఞాన కళా వైభవం సృజనోత్సవం-2024 పేరిట యువజనోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని డిఎస్‌పి, కళాశాల పూర్వ అధ్యాపకులు నగేష్ బాబు, శ్రీనివాసాచార్యులు జ్యోతి ప్రజ్వలన చేసి, వివేకానందుడు చిత్రపటానికి పూలమాల వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన రంగవల్లులు, చిత్రలేఖనం, వ్యాసరచన, వక్రత్వం, క్విజ్ పోటీల్లో గెలుపొందిన విజేతలకు అతిథులు బహుమతులు అందజేశారు. దేశ భక్తిని ప్రతిబింబించే నత్య రూపకం, మగువ ప్రాశస్త్యాన్ని ప్రతిబింబించే నత్య రూపకం అందర్నీ ఆకట్టుకుంది. **ముమ్మిడివరం** జిల్లా పరిషత్ బాలిక ఉన్నత పాఠశాల్లో పీపుల్ సర్వీస్ ఆర్గనైజేషన్ మరియు చైతన్య వాలంటరీ ఆర్గనైజేషన్ల సంయుక్త ఆధ్వర్యంలో జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల స్థాయిలో బాలురుకు ఆట పోటీలు, మరియు బాలికలకు కబడ్డీ, రంగోలి పోటీలు నిర్వహించారు. **అమలాపురం** యువజన సర్వీసుల శాఖ, సెట్రాజ్ కాకినాడ వారి ఆధ్వర్యంలో అమలాపురం జూనియర్, డిగ్రీ కళాశాల్లో జాతీయ యువజనోత్సవాలు జరిగాయి.



మండపేటలో జరిగిన కార్యక్రమంలో దేశభక్తి గేయం



సేవ్యానంద్ మహారాజ్‌ను సత్కరిస్తున్న నిర్వాహకులు

యువతకు ఆదర్శం వివేకానంద

ప్రజాశక్తి - కాకినాడ

యువతకు ఆదర్శం స్వామి వివేకానంద అని రాజమహేంద్రవరం రామకృష్ణ మిషన్ స్వామీజీ సేవ్యానంద మహారాజ్ అన్నారు. స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్, కాకినాడ నెహ్రూ యువ కేంద్ర సంయుక్త ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 'యువతకు స్వామి వివేకానంద ఎందుకు మార్గదర్శకులు?' అనే అంశంపై ఆయన మాట్లాడారు. యువత స్వామి వివేకానందుని సాహిత్యం చదవాలని సూచించారు. నెహ్రూ యువ కేంద్ర సభ్యులు సూరపురెడ్డి సత్య సూర్య మాట్లాడుతూ యువత దేశభక్తితో మెల గాలన్నారు. ఈ కార్యక్రమానికి ఆదిత్య డిగ్రీ, పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఇవిఎల్.నాయుడు అధ్యక్షత వహించి మాట్లాడుతూ యువత తమ లక్ష్యసాధనలో వివేకానందుని సాహిత్యం ఉపయోగపడు తుందన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన నిర్వాహకులను ఆదిత్య విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణారెడ్డి అభి నందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సి పల్ సత్యనారాయణ, క్యాంపస్ ఇన్ ఛార్జ్ మూర్తి, ఎన్ఎస్ఎస్ పిఒలు టి.తేజేశ్వరరావు, ఎల్.దివాకరరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

12న విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి-అమలాపురం

అమలాపురం సబ్‌స్టేషన్‌లో ఈ నెల 12న శుక్రవారం 10 నుంచి మధ్యాహ్నం 2 రెండు గంటల వరకు లైన్ క్లియర్ పొందేదుకు విద్యుత్‌సరఫరా నిలిపి వేస్తున్నట్లు ఎగ్జి క్యూటివ్ ఇంజినీర్ ఎం. రవి కుమార్ బుధ వారం ఒక ప్రకటనలో తెలిపారు. అల్లవరం మండల పరిధిలో అల్లవరం, బెండమూరు లంక, పేరూరు, టిడ్‌కో దేవగుప్తం, రూరల్ మండల పరిధిలో పేరూరు సబ్‌స్టేషన్లలో అంతరాయం ఏర్పడుతుందన్నారు.

ఏడు గుడిసెలు దగ్ధం

ప్రజాశక్తి - జగ్గంపేట రూరల్

రంగవల్లి నగర్ కాలనీలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ఏడు గుడిసెలు దగ్ధమయ్యాయి. విషయం తెలుసుకున్న అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. వైసిపి జగ్గంపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జి తోట నరసింహం ఆదేశానుసారం వైసిపి నాయకులు గుర్రం మహాలక్ష్మి (అబ్బు), ఎస్ఎ గఫూర్ బాధితులను పరామర్శించారు. ప్రభుత్వ పరంగా ఆదుకునేలాచూస్తామన్నారు.

స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రైడ్ టీమ్స్ ఏర్పాటు

ప్రజాశక్తి -దేవరపల్లి

సంక్రాంతి నేపథ్యంలో కోడిపందేలు, జూదాలు, అక్రమ మద్యం విక్రయాలను అడ్డుకునేందుకు స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రైడ్ టీమ్‌లను ఏర్పాటు చేశామని సెబ్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ డి.సుధ బుధవారం ఒక ప్రకటనలో తెలిపరాఉ. పండుగ మూడు రోజులు వీరు దాడులు నిర్వహిస్తారన్నారు. జూదాలు నిర్వహించిన, అక్రమంగా మద్యం విక్రయాలు జరిపినా చట్టరీత్యా చర్యలు తీసుకుంటారని తెలిపారు.

మహారాజశ్రీ 7వ అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం

O.S.No.300/2021

Between:
Thota Venkanna Babu ...Petitioner/Plaintiff
And
MUMMIDI VEERA PRAKASH RAO, S/o.Satyanarayana, Hindu, Aged 62 Yrs, Rtd Employee, Rangampeta MRO Office, Sr.Assistant, Rangampeta, Rangampeta Mandal, E.G.Dist., now residing at Kakinada. ...Respondent/Defendant

పై నెంబరు గ్రంథంలో మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు / నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పివేయుచున్నారు మరియు I.A.No.101/2021 లో మీరు సమన్లు అందుకోవడంలేదు. కావున ది. **22-1-2024** సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు ద్వారా గాని పైకోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై గ్రంథంలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు గ్రంథంను మీకు పరోక్షముగా శ్రీకోర్టు వారు తీర్మానించెదరు.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

సలాది శ్రీనివాసరావు
రాజమండ్రి అడ్వకేట్, రాజమండ్రి.
తేది.11.01.2024 సెల్: 9849197731

మహారాజశ్రీ 6వ అదనపు జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టు : కాకినాడ

O.S. No. 478/2022

Between :
మాగపు కిరణ్ కుమార్ ...ప్లయిన్‌టిఫ్
మరియు
మోర్త సుబ్రహ్మణ్యం వగైరాలు ...డిఫెండెంట్లు
D_3 - మోర్త మణి, W/o. (లేట్) అచ్యుతరామయ్య, డో.నెం. 5-7, వేములవాడ గ్రామం, కరప మండలం, కాకినాడ రూరల్.
D_4 - మోర్త మంజు, S/o. (లేట్) అచ్యుతరామయ్య, డో.నెం. 5-7, వేములవాడ గ్రామం, కరప మండలం, కాకినాడ రూరల్.
D_5 - మోర్త రాము, S/o. (లేట్) అచ్యుతరామయ్య, డో.నెం. 5-7, వేములవాడ గ్రామం, కరప మండలం, కాకినాడ రూరల్.
D_9 - కొప్పుల సుబ్బలక్ష్మి, W/o. రాము, డో.నెం. 1-12-21/ఏ, మహాత్మా వీధి, కొండయ్యపాలెం, కాకినాడ.
D_{10} - శ్రీమతి కొండెపూడి స్వాతి, W/o. వీర్రాజు డో.నెం. 1-12-21/ఏ, మహాత్మా వీధి, కొండయ్యపాలెం, కాకినాడ.
D_{11} - కొయ్య బాబూరావు, S/o. పంపులు డో.నెం. 1-12-58/2, వీరమళ్ళవారి వీధి, మిలటరీ రోడ్, కాకినాడ.

పై నెంబర్ దావాలో మీరు 3, 4, 5, 9, 10 మరియు 11వ ప్రతివాదులు అయి ఉన్నారు. మీకు శ్రీ కోర్టువారి ద్వారా ఎన్నిసార్లు సమన్లు పంపిననూ తీసుకోకుండా కాలయాపన చేయుచున్నారు. పై నెంబర్ దావా **ది. 14-02-2024 సం॥** తేదీకు వాయిదా అయి ఉన్నది. కావున మీరు పై తేదీన పైన తెలిపిన కోర్టులో **ఉదయం గం. 10-30 ని॥లకు** హాజరై ఆక్షేపణలు తెలియపరచుకోవలెను. లేని యెడల పై దావా తమ పరోక్షమున తీర్మానము చేయబడునని ఇందుమూలముగా తెలియపరచడమైనది.
|| By Court Order ||

కాకర వెంకటేశ్వరరావు, అడ్వకేట్
#12-1-40, జవహర్ వీధి, కాకినాడ.
Ph: 0884-2367503, Cell: 9848314081

అసైన్డ్ భూముల లబ్ధిదారులకు ఇకెవైసి చేయాలి

ప్రజాశక్తి-అమలాపురం

ఇరవై సంవత్సరాల క్రితం అప్పగించిన అసైన్డ్ భూములపై సంపూర్ణ ఉచిత హక్కులు ఆయా లబ్ధిదారులకు ఇకెవైసి, డిజిటల్ సంతకాలు ప్రక్రియలు పూర్తిచేసి కల్పించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. నుపూర్ అజయ్ రెవెన్యూ అధికారులు ఆదేశించారు.

బుధవారం అమరావతి భూ పరిపాలన ముఖ్య కమిషనర్ జి సాయి ప్రసాద్ తదితర ఉన్నతాధికారులు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి అసైన్డ్ భూముల పై 20 సంవత్సరాల పైబడిన వారికి ఉచిత హక్కుల కల్పన, అసైన్ భూములు రీ వెరిఫికేషన్, నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు కార్యక్రమం ద్వారా నివేశన స్థలాల పంపిణీ తదితర అంశాలపై వివిధ జిల్లా జాయింట్ కలెక్టర్లు, జిల్లా రెవెన్యూ అధికారులతో సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా జాయింట్ కలెక్టర్ రెవెన్యూ సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ రీ వెరిఫికేషన్ తదితర భూ సంబంధిత వివరాలను విఆర్ఒ, తహశీల్దార్, ఆర్‌డిఒ లాగిన్ లపై ప్రతి దశలో సమీక్షలు నిర్వహించి ఆశించిన పురోగతిని తీసుకుని రావాలని ఆదేశించారు. యాధృచ్ఛికంగా భూముల రీ వెరిఫికేషన్ ప్రక్రియ నిర్వహించి పారదర్శకంగా నివేదికలను రూపొందించాలన్నారు. ఈనెల 18న భూ చట్టాలపై అమరావతి సీసీఎల్‌ఏ కార్యాలయం లో శిక్షణ కార్యక్రమం ఉందని ఆ శిక్షణకు తహశీల్దార్, డిప్యూటీ తహశీల్దార్ స్థాయి అధికారులను ఇద్దరిని పంపాలని ఆమె ఆదేశించారు. 90 రోజుల్లో ఇళ్ల స్థలాల కేటాయింపుకు సంబంధించి నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు లేఅవుట్ల కొరకు దరఖాస్తు చేసు కున్న వారి దరఖాస్తులను పరిశీలించి స్థలాలు కేటాయిం చాలన్నారు. పెండింగ్ కోర్టు కేసులు క్లియర్ చేస్తూ లేఔట్లలో స్థలాలు అప్పగించాలన్నారు. జగనన్న కాలనీ లేఅవుట్లల్లో సేకరించిన భూమి విస్తీర్ణం, భూమికి చెల్లించిన ఖరీదు, లబ్ధిదారుల సంఖ్య, ఒక ప్రొఫార్మాలో నింపి సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఈనాం భూముల పై ఉచిత హక్కులు కల్పనపైనా దృష్టి సారించాలన్నారు. వివిధ ఎస్‌సి, ఎస్‌టి కాలనీల్లో బరియల్ గ్రౌండ్స్‌కు సేకరించిన స్థలాల వివరాలను సిద్ధం చేయాలన్నారు. జర్నలిస్ట్ గృహ నిర్మాణ పథకానికి భూములను ఎంపిక చేయాలని ఆమె సూచిం చారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, భూసేకరణ విభాగపు సెక్షన్ అధికారి పి.సుబ్రహ్మణ్యం, డిటి పాల్గొన్నారు.

యానాం వార్తలు



నిరసన తెలుపుతున్న మత్స్యకారులు

నష్ట పరిహారం విడుదల చేయాలి

యానాం నియోజకవర్గంలో ఉన్న 12 మత్స్యకార గ్రామాల ప్రజలకు ఒఎన్‌జిసి అందించిన నష్టపరహారాన్ని పుదుచ్చేరి ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని బుధవారం ఆందోళన చేశారు. స్థానిక పరిపాలనాధికారి కార్యాలయం ఎదుట వందలాది మంది మత్స్యకారులు బైఠాయించి తమకు ప్రైవేటు చమురు సంస్థ అందించిన నష్టపరిహారాన్ని పుదుచ్చేరి ప్రభుత్వం బాధితులకు అందించడానికి ఎందుకు జాప్యం చేస్తుందో అర్థం కావడం లేదన్నారు. పక్క రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పటికే నాలుగు పర్యాయాలు ప్రతి మత్స్యకారుడికి పరిహారాన్ని అందించారని, అదేవిధంగా యానాంలో ఎందుకు అందించలేకపోతున్నారని అన్నారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి మత్స్యకారుడికి పరిహారాన్ని తక్షణమే విడుదల చేసేలా పుదుచ్చేరి ప్రభుత్వం చర్యలు తీసుకోకపోతే తీవ్ర స్థాయి ఆందోళన చేపడతామని హెచ్చరించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని స్థానిక పిల్లారాయ వీధిలోని పోలీసులు అడ్డగించి విరమింప చేశారు.

విద్యుత్ స్తంభాన్ని ఢీకొన్న కారు

మద్యం మత్తులో కారును డ్రైవ్ చేసి విద్యుత్ స్తంభాన్ని ఢికొట్టిన సంఘటన బుధవారం యానాంలో జరిగింది. ఉమ్మడి కృష్ణా జిల్లా మచిలీపట్నంకు చెందిన కోట చందన కుమార్, కర్రి యశ్వంత్ చెన్నైలో ఉంటున్నారు. అయితే కొద్ది రోజులుగా అరటికాయలలంక వద్ద ఉన్న రిసార్ట్‌లో ఉంటున్నారు. యానాం వచ్చి మద్యంను పూటుగా దాగి కారును డ్రైవ్ చేసుకుంటూ వెళుతూ విద్యుత్ స్తంభాన్ని ఢికొట్టారు. ఈ ప్రమాదంలో ఆ యువకులు ప్రాణాలతో బయటపడ్డారు. అయితే కారు నుజ్జునుజ్జు అయ్యింది. ఈ మేరకు ఇద్దరి యువకులపై కేసు నమోదు చేసి, కారును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ పువ్వుల వీరభద్రరావు వెల్లడించారు.

సర్టిఫికెట్స్ పడిపోయినవి

ది. 10-01-2024న వక్కలంక శ్రావణి, తండ్రి: గణపతిరావు, ముమ్మిడివరం మండలం, బ్రాహ్మణ అగ్రహారం, ముమ్మిడివరం నగర పంచాయతీకి చెందిన నేను 2001లో 10వ తరగతి, 2005లో ఇంటర్మీడియట్ హెచ్.ఈ.సీ పూర్తిచేసియున్నాను. ఇటీవల నా ఒరిజినల్ మార్కు లిస్టులను జిరాక్స్ నిమిత్తము స్కూటీపై ఇంటి నుండి ముమ్మిడివరం హైస్కూల్ సెంటర్‌కు వచ్చి చూసుకొనగా ఎస్ఎస్‌సి, ఇంటర్మీడియట్ మార్క్ లిస్టుల ఒరిజినల్ సర్టిఫికెట్స్ పడిపోయినవి. వెంటనే మార్కుల లిస్టులు కోసం వెతకగా దొరకలేదు. నా మార్కుల లిస్టులు ఎవరికైనా దొరికిన యెడల నాకు అందజేయగలరని కోరి ప్రార్థిస్తున్నాను. అందజేసిన వారికి తగు పారితోషకం ఇవ్వబడును.

ఇట్లు: **వక్కలంక శ్రావణి**
తండ్రి: గణపతిరావు, ముమ్మిడివరం అగ్రహారం నగర పంచాయతి, ముమ్మిడివరం మండలం డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా
సెల్: 83095 05664

GENERAL PAPER PUBLICATION

We both i.e., 1. Pithani Lakshmana Kishore and 2. Dangeti Prasad used to do joint business under the name and style of **"M/s. Akshaya Exports and Imports & Constructions"** Register Number: 210 of 2019 under partnership deed from 28th June, 2019, having its office at D.No. 3-9-39, Kummari vari Street, Samalkot, Samalkot Mandal, Kakinada District, with the profit and loss ratio of 75% & 25% respectively to the 1st and 2nd partners. Since we both are not interested to continue the joint business in future, we have already dissolved the same by way of a Notarized Affidavit on 11-12-2023. Thus, the Firm was dissolved on 11-12-2023 inself. We have already settled our financial and other issues. Hence this is for favour of information to the general public and if at all there will be any grievance to general public in this regard, they shall inform us within 7 days of this paper publication.

Sd/- **AKSHAYA EXPORTS AND IMPORTS & CONSTRUCTIONS**
Kakinada Managing Partner
Dt: 10-01-2024 Cell: 8497923445

మహారాజశ్రీ పిఠాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A. 330/2023, O.S. 142/2023

బిట్వీన్:
మాగాపు వెంకట సూర్య రామమోహన్ **-పిటిషనర్/వాది**
మరియు
గొర్రెల మంగబాబు, S/o. వెంకటరమణ, వయస్సు 41 సం॥లు, మిరపకాయల వీధి, పిఠాపురం **-రెస్పాండెంట్/ప్రతివాది**

పై నెంబరు పిటిషన్‌లో రెస్పాండెంటు/ ప్రతివాది అయిన మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపినను అవి తీసుకొనక ఉద్దేశపూర్వకముగా కాలయాపన చేయుచున్నందున మీ హాజరు నిమిత్తం శ్రీ కోర్టు వారు ది. 30-01-2024వ తేదీకి పేపరు ప్రకటన ద్వారా వాయిదా వేసియున్నారు. కావున సదరు వాయిదాకు **ది. 30-01-2024వ తేదీ ఉదయం గం॥ 10.30లకు** మీరు స్వయముగా గాని, మీ ప్లీడరు గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును కావున తెలియచేయడమైనది.

ఎ.వి.కోటేశ్వరరావు, అడ్వకేట్
పిఠాపురం, సెల్: 9866189838

మహారాజశ్రీ పిఠాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S. 142/2023

బిట్వీన్:
మాగాపు వెంకట సూర్య రామమోహన్ **-వాది**
మరియు
గొర్రెల మంగబాబు, S/o. వెంకటరమణ, వయస్సు 41 సం॥లు, మిరపకాయల వీధి, పిఠాపురం **-ప్రతివాది**

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు ఎన్నిసార్లు సమన్లు పంపినను అవి తీసుకొనక ఉద్దేశపూర్వకముగా కాలయాపన చేయుచున్నందున మీ హాజరు నిమిత్తం శ్రీ కోర్టు వారు ది. 30-01-2024వ తేదీకి పేపరు ప్రకటన ద్వారా వాయిదా వేసియున్నారు. కావున సదరు వాయిదాకు **ది. 30-01-2024వ తేదీ ఉదయం గం॥ 10.30లకు** మీరు స్వయముగా గాని, మీ ప్లీడరు గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును కావున తెలియచేయడమైనది.

ఎ.వి.కోటేశ్వరరావు, అడ్వకేట్
పిఠాపురం, సెల్: 9866189838